
# నవభూమి

## జిల్లా అనుబంధం

20 ఫిబ్రవరి,2025 గురువారం పేజీలు:8

www.epaper.navabhoomi.in

# సేవాలాల్ మహారాజ్ ధన్యజీవి

- సేవాలాల్ పోరాట స్ఫూర్తితో హక్కులకోసం పోరాడాలి
- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు
- ఘనంగా సేవాలాల్ జయంతి వేడుకలు





**కొత్తగూడెం ఫిబ్రవరి 19 నవభూమి ప్రతినిధి:** అనాథలు, అభాగ్యులను, నిస్సహాయ స్థితిలో ఉన్న వారిని అక్కున చేర్చుకొని వారి జీవితానికి భరోసా కల్పించిన లంబాడా గిరిజనుల ఆరాధ్యుడు సంత్ సేవాలాల్ మహారాజ్ ధన్యజీవిఅని ఆయన అడుగుజాడల్లో నేటితరం నడవాల్సిన అవసరం ఉందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. సంత్ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్న సేవాలాల్ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. కొత్తగూడెం నియోజకవర్గ స్థాయిలో జరిగిన వేడుకలకు కూనంనేని ముఖ్య అతిథిగా హాజరై లంబాడా గిరిజనులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదరికం, నిరక్షరాస్యత, అనాగరికత కారణంగా లంబాడీ గిరిజనులు చెడు వ్యసనాల్లో కూరుకుపోతున్న రోజుల్లో వారిలో మార్పు తెచ్చేందుకు సేవాలాల్ అలుపెరగకుండా కృషి చశాడన్నారు. భక్తిభావం, సేవాగుణం కలిగిన సేవాలాల్ నస్సహాయకులకు సేవ చేస్తూనే, చెడుమార్గంలో పయనించేవారికి దిశా నిర్దేశం చేస్తూ సమాజహితం కోసం ఎనలేని కృషి చేశాడన్నారు. సేవాలాలను స్ఫూర్తిగా తీసుకొని గిరిజన చట్టాలను నీరుగారుస్తూ హక్కులను లాక్కుంటున్న పాలకులపై తిరగబడితేనే న్యాయం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె షాబీర్ పాషా, కాంగ్రెస్ నాయకులు నాగ సీతారాములు, కొత్తగూడెం ఆర్డీవో మధు, తహశీల్దార్లు పుల్లయ్య, ప్రసాద్, కృష్ణ, వివేక్, ఎంపీడీవోలు విజయభాస్కర్ రెడ్డి, సుభాషిని, భారతి, సింగరేణి ఎస్టేట్ ఆఫీసర్ తావూరియా, కమిటీ నాయకులు భూక్య శ్రీనివాస్, రమేష్ రాథోడ్, గోవిందు, దసురు, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆదర్శవంతంగా నమునా ఇందిరమ్మ ఇల్లు నిర్మించాలి

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- మేస్త్రీలకు ఇంజనీరింగ్ నిపుణులతో కలెక్టరేట్‌లో శిక్షణ అందించేందుకు ఏర్పాట్లు
- ఇందిరమ్మ ఇల్లు మోడల్ నమూనా ఇల్లు నిర్మించేందుకు స్థలాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్





**ఖమ్మం రూరల్, నవభూమి, ఫిబ్రవరి 19:** లబ్ధిదారుల సొంతింటి కలకు ప్రతిరూపంగా నమూనా ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. బుధవారం ఖమ్మం రూరల్ మండలం తరుణిహాట్ ఆవరణలో ఉన్న ఖాళీ స్థలంలో ఇందిరమ్మ ఇండ్ల నమూనా ఇల్లు నిర్మించే స్థలంను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్ల నమూనా ఇళ్ళు నిర్మాణం ప్రతి లబ్ధిదారులకు మంచి అనుభూతిని ఇచ్చే విధంగా ఉండాలని అన్నారు. మండల ప్రజలు ఇక్కడకు వచ్చి నిర్మించిన ఇంటిని పరిశీలించి వారి స్థలాల్లో నిర్మించుకునేందుకు వీలుగా నమూనా ఇల్లు ఉండాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ళ పద్ధతి ప్రకారం నిర్మించేందుకు మేస్త్రీలకు అవసరమైన శిక్షణను ఇంజనీరింగ్ నిపుణులతో క్లుప్తంగా అందించే విధంగా కలెక్టరేట్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ లబ్ధిదారుల సహకారంతో మంచి ఇళ్ల నిర్మాణంలో ప్రభుత్వ లక్ష్యం నేరవేరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట తహసీల్దారు రాంప్రసాద్, హౌజింగ్ ఇఇ శ్రీనివాసరావు, పీఆర్ ఇఇ వెంకట రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# అక్రమ ఇసుక రవాణాను సమర్థవంతంగా అరికట్టాలి

- ఎస్పీ రోహిత్ రాజు







**కొత్తగూడెం ఫిబ్రవరి 19 నవభూమి ప్రతినిధి:**-జిల్లాలో అక్రమ ఇసుక రవాణాను అరికట్టేందుకు అధికారులందరూ సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అక్రమ ఇసుక రవాణా అరికట్టేందుకు చేపడుతున్న చర్యలలో భాగంగా బుధవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు భద్రాచలం, నాగారం(పాల్వంచ) వద్ద ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన చెక్పోస్టులతో పాటు చర్ల మండలంలోని మొగళ్లపల్లి, వీరాపురం, చింతకుంట ఇసుక ర్యాంపులను సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ విధులలో ఉన్న అధికారులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే విధంగా ఎవరైనా అక్రమంగా ఇసుకను తరలిస్తే అట్టి వ్యక్తులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలియజేసారు. ప్రస్తుతం ప్రభుత్వ అనుమతితో నడుస్తున్న ర్యాంపుల నుండి ఇసుక తరలించే విధానాన్ని పరిశీలించారు.

# సింగరేణి డైరక్టర్‌గా భాధ్యతలు చేపట్టిన వెంకటేశ్వర్లు





**కొత్తగూడెం ఫిబ్రవరి 19 నవభూమి ప్రతినిధి:** అడ్రియాల ప్రాజెక్టు జనరల్ మేనేజర్ గా పనిచేస్తూ సింగరేణి సంస్థ డైరక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) గా నియామకమైన కే.వెంకటేశ్వర్లు బుధవారం సింగరేణి ప్రధాన కార్యాలయము లోని డైరక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) ఛాంబర్ లో పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భముగా అన్ని శాఖల జనరల్ మేనేజర్లు, అధికారులు, సిఎంఓఏఐ అధికారులు, యూని యన్ నాయకులు, ఉద్యోగులు, డైరక్టర్(పి అండ్ పి) కే. వెంకటేశ్వర్లు ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు

# వడ దెబ్బ బారిన పడకుండా ప్రజలకు అవగాహన కల్పించాలి

**రామవరం అర్బన్ హెల్త్ సెంటర్ ను తనిఖీ చేసిన డీఎంహెచ్ఓ డాక్టర్ భాస్కర్ నాయక్**



**కొత్తగూడెం ఫిబ్రవరి 19 నవభూమి ప్రతినిధి:**–వడ దెబ్బ బారిన పడకుండా ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎల్.భాస్కర్ నాయక్ వైద్యాధికారులను సూచించారు. బుధవారం కొత్తగూడెం పట్టణ పరిధిలోని రామవరం అర్బన్ హెల్త్ సెంటర్ (యుపి.హెచ్.సి) ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ వైద్యులు, వైద్య సిబ్బదికి సమయపాలన పాటింకాలని, హెల్త్ సెంటర్ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలనీ, నేషనల్ హెల్త్ పాలసీలను 100శాతం పూర్తి చేయాలని, ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజలు వడ దెబ్బ బారిన పడకుండా అవగాహన కల్పించాలనీ సూచించారు. ఎండ తీవ్రత ఎక్కువగా ఉన్నప్పుడు బయటకు వెళ్లవద్దని, మొఖానికి, తలపై కప్పు కోవాలని, వదులుగా ఉన్న దుస్తులు ధరించాలని సూచించారు. ఆయన వెంట మెడికల్ ఆఫీసర్ డా.రాము, సిబ్బంది పాల్గొన్నారు.

# టేకులపల్లిలో కేంద్ర బడ్జెట్‌పై వామపక్షాల నిరసన



**టేకులపల్లి ఫిబ్రవరి 19 నవభూమి ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్పొరేట్ అనుకూల, కార్మిక, కర్షక, పేద ప్రజల వ్యతిరేక బడ్జెట్ ను నిరసిస్తూ బుధవారం టేకులపల్లిలో వామపక్షాలు నిరసన తెలిపాయి. సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి కల్తీ వెంకటేశ్వర్లు, సిపిఐ మండల కార్యదర్శి గుగులోత్ రామచందర్, సిపిఎం మండల కార్యదర్శి ఈసం నరసింహారావు, చంద్రన్న వర్గం నాయకులు బానోతు ఊక్లా, మాస్ లైన్ మండల నాయకులు జరుపుల సుందర్ మాట్లాడుతూ వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధర ఇవ్వాలని, భీమా రంగంలో నూరు శాతం ఎఫ్డీఐ ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకానికి నిధుల కేటాయింపులు పెంచి పట్టణాలకు వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. వైద్య, విద్యా రంగాలకు జిడిపి 3 శాతం చొప్పున కేటాయించాలని, ఎస్సీ ఎస్టీ రంగాలకు మహిళ, శిశు సంక్షేమానికి కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు. కార్పోరేట్ పెట్టుబడుదారులకు అనుకూలంగా, కార్మిక వర్గానికి ప్రజలకు వ్యతిరేకమైన కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ ను ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు వ్యతిరేకించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు హర్ష, డి ప్రసాద్, నోముల భానుచందర్, తోటకూరి సతీష్, భూక్య నర్సింగ్, ఏనూటి నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

# రేమిడిచర్లలో కోడి పందెం రాయుళ్ల అరెస్టు

**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి, 19:** మండల పరిధిలోని రేమిడిచర్ల శ్మశానవాటిక సమీపంలో కోడిపందేలు నిర్వహిస్తున్న స్థావరంపై బుధవారం తమ సిబ్బంది దాడి చేసి పందెం రాయాళ్లను అరెస్టు చేసినట్లు ఎస్సై పి వెంకటేష్ తెలిపారు.కోడి పందేలు నిర్వహిస్తున్నా రని విశ్వసనీయ సమాచారం మేరకు సిబ్బందితో కలిసి దాడి చేయడంతో 12 మందిని వ్యక్తులను పట్టుకున్నామని, ఇద్దరు వ్యక్తులు పరారీలో ఉన్నారన్నారు. పట్టుకున్న వారి వద్ద లభించిన రెండు కోడి పుంజులు,ఆరు మోటార్ సైకిళ్లు,7 వేల రూపాయల నగదును సీజ్ చేసి కేసు నమోదు చేసి దర్యాప్తుచేస్తున్నామన్నారు

# కేంద్ర ప్రజా వ్యతిరేక బడ్జెట్

- బడ్జెట్‌పై కేంద్రం పునరాలోచించాలి
- ప్రజలు ప్రత్యామ్నాయ ప్రతిపాదనలు బడ్జెట్లో చేర్చాలి
- కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తే చూస్తూ ఊరుకోం
- సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు
- జిల్లా కేంద్రంలో వామపక్షాల ఆధ్వర్యంలో నిరసన





**కొత్తగూడెం ఫిబ్రవరి 19 నవభూమి ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం ఇటీవల పార్లమెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్ సామాన్య, మధ్యతరగతి వర్గాలకు, పేదలకు మేలుచేసే బడ్జెట్ కాదని, కేవలం కార్పొరేట్ శక్తులకు, సంపన్నవర్గాల మేలు చేసే బడ్జెట్ మాత్రమేనని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు విమర్శించారు. వామపక్ష పార్టీలు ప్రతిపాదించిన ప్రజల ప్రత్యామ్నాయ ప్రతిపాదనలను ఆమోదించి బడ్జెట్ ప్రెవేశపెట్టాలని, కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ వామపక్షాల జాతీయ కమిటీల పిలుపులో భాగంగా బుధవారం సిపిఐ, సిపిఎం, ఎంఎల్ పార్టీల ఆధ్వర్యంలో కార్యాలయాల నుంచి ప్రదర్శనగా బస్టాండు సెంటర్లోని అమరవీరుల స్తూపం వద్దకు చేరుకొని నిరసన తెలిపారు. కేంద్ర బడ్జెట్ ను నిరసిస్తూ నినాదాలు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కూనంనేని కార్యకర్తను ఉద్దేశించి మాట్లాడారు. రైతులకు, కార్మికులకు వ్యతిరేకమైన బడ్జెట్ను కేంద్రం ప్రవేశపెట్టిందని, విద్య, వైద్యరంగాలని నిర్వీర్యం చేసేవిందంగా బడ్జెట్ ఉందన్నారు. సామాజికంగా వెనుకబడిన వర్గాలను, పేద వర్గాలను కేంద్రం విస్మరించిందని ఈ బడ్జెట్ను మార్చాలన్నదే వామపక్షాల ప్రధాన డిమాండ్ అని అన్నారు. పారిశ్రామిక వేత్తలకు, పెట్టుబడి దారులకు రాయితీలు కల్పిస్తూ పెదాలపై పన్నుల భారం మోపుతున్నారని, కేంద్రంకు వస్తున్న రాబడిలో 97 శాతం పేదల కష్టార్జితమేనని, సంపన్నులు చెల్లించేది కేవలం మోడీ శాతం మాత్రమేనన్నారు. దేశంలో ఉన్న 200 మంది శత కోటీశ్వరులపై నాలుగు శాతం సంపాదపన్ను విధించాలని, వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దతు ధరకు హామీ ఇవ్వాలని, భీమా రంగంలో ఎఫ్డిఐని పూర్తిగా విరమించుకోవాలని, ప్రవేటీకరణకు స్వస్తి చెప్పాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయని, ఉపాధి హామీ పథకాన్ని యాభై శాతం నిధులు, రాష్ట్రాలకు నిధులు పెంచాలని, పెట్రోలియం ఉత్పత్తులపై పన్నులు రద్దు చేయాలని, కార్మికులు, పేదలు, వ్యవసాయం, విద్య, వైద్యం వంటి రంగాలకు కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు. కేంద్రం స్పందించకుంటే వామపక్షాల ఉద్యమాలు ఉదృతిని పెంచుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, సిపిఎం జిల్లా కార్యదర్శి మచ్చ వెంకటేశ్వరరావు, న్యూ డిమోక్రసీ జిల్లా నాయకులు గౌని నాగేశ్వర్రావు, న్యూ డిమోక్రసీ (చంద్రన్న) జిల్లా నాయకులు కందగట్ల సురేందర్, ఎమ్మెల్ మాస్ లైన్ జిల్లా నాయకులు పి సతీష్ ధర్నానుద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో వామపక్షాల నాయకులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, రత్నకుమారి, ఫహీమ్, లిక్కి బాలరాజు, కె బ్రహ్మాచారి, రేపాకుల శ్రీనివాస్, భూక్యా రమేష్, వీరన్న, కందుకూరి, నందిపాటి రమేష్, అభిమన్యు, నాగకృష్ణ, లక్ష్మి, జె సీతారామయ్య, ఉమ, అలీముద్దీన్, ఏం రాజశేఖర్, నక్కా లావణ్య, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 30 మందికి కుట్టు మిషన్ల పంపిణీ

- పాల్గొన్న భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు



**భద్రాచలం ఫిబ్రవరి 19 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం వంటి ఏజెన్సీ ప్రాంతంలో రోటరీ క్లబ్ చేస్తున్న సేవలు ప్రశంసనీయమని, ఏజెన్సీ ప్రాంతంలో రోటరీ క్లబ్ ద్వారా ఎంతో మంది చేయూతని పొందుతున్నారని భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు అన్నారు. బుధవారం జూబ్లీహిల్స్ రోటరీ క్లబ్ హైదరాబాద్ వారి సౌజన్యంతో భద్రాచలం పట్టణంలోని 30 మంది మహిళలకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో కుట్టు మిషన్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షులు ప్రముఖ ఆయుర్వేదిక వైద్య నిపుణులు కే ఎం ఎల్ రమేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు పాల్గొని ప్రసంగించారు. భద్రాచలం బూర్గంపాడు పరిసర ప్రాంతాలలో ఆరో ప్లాంట్లను నిర్మించడం వంటి ఎన్నో అద్భుతమైన సేవా కార్యక్రమాలను రోటరీ క్లబ్ నిర్వహిస్తుందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. భద్రాచలం లో విపత్తుల సంభవించినప్పుడు ప్రభుత్వాలతో పనిలేకుండా స్వచ్ఛంద సంస్థలే ముందుకు వచ్చి అనేక రూపాలలో సేవా కార్యక్రమం నిర్వహిస్తున్నారని అన్నారు. రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఏజెన్సీ ప్రాంతంలో వైద్య శిబిరాలు నిర్వహిస్తూ పేదలకు నిత్యవసర వస్తువులను అందించటం అభినందనీయమని అన్నారు. భవిష్యత్తులో రోటరీ క్లబ్ నిర్వహించే సేవా కార్యక్రమాలలో ప్రభుత్వ భాగస్వామ్యాన్ని కూడా ఉండేలాగా కృషి చేస్తానని ఎమ్మెల్యే వెంకట్రావు హామీ ఇచ్చారు. అనంతరం రోటరీ క్లబ్ గవర్నర్ బూసి రెడ్డి శంకర్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు స్వయం శక్తితో ఎదగడానికి రోటరీ క్లబ్ చేయూతని అందిస్తుందని అందులో భాగంగా మహిళలకు కుట్టు మిషన్ పంపిణీ చేస్తుందని తెలిపారు. మహిళలు రోటరీ క్లబ్ బంధించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని స్వయంగా తమ కాలపై తాము నిలబడి ఆర్థికంగా ఎదగాలని ఆకాంక్షించారు. గత 20 సంవత్సరాలుగా భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో ఎన్నో రకాల సేవ కార్యక్రమాలను నిర్వహిస్తున్న రోటరీ క్లబ్ గోదారి వరదల సందర్భంగా ఏజెన్సీ వ్యాప్తంగా వరద బాధితులకు నిత్యవసర వస్తువులను అందించిందని గుర్తు చేశారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమం నిర్వహించేందుకు రోటరీ క్లబ్ సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. అనంతరం రోటరీ క్లబ్ రివర్ సైడ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు ఫాస్ట్ ప్రెసిడెంట్ బూసి రెడ్డి శంకర్ రెడ్డి లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ భద్రాచలం సెక్రటరీ ధనకొండ రాఘవయ్య, ధనకొండ ప్రసన్న, కాంగ్రెస్ పార్టీ నాయకులు రత్నం రమాకాంత్, భీమవరపు వెంకటరెడ్డి, బొమ్మతుల రాజీవ్, అరికెల తిరుపతిరావు, రోటరీ క్లబ్ సభ్యులు బాచినేని రామకృష్ణ, సంపత్ తదితరులు పాల్గొన్నారు

# అక్రమగోడ నిర్మాణాన్ని తొలగించే అధికారి లేరా

### అక్రమగోడ నిర్మాణానికి చేతులు కలిపి ఆనందం పడుతున్నది ఎవరు?

### ఆ కాలనీవాసులు గోడు ఎవరికి పట్టదా!

### నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకుంటున్న సంబంధిత అధికారులు



**బూర్గంపాడు ఫిబ్రవరి 19 నవభూమి:** బూర్గంపాడు మండల పరిధిలో మొరంపల్లిబంజర్ లో ఓ ఇంటి యజమాని ప్రహరీగోడ అక్రమ నిర్మాణం చేస్తూ సిసి రోడ్డుకు ఆనుకొని డ్రైనేజీ స్థలాన్ని కూనీ చేస్తూ అధికారులకు గ్రామ పెద్దలకు సవాలు విసురుతూ ఈ కాలనీకి నేనే రాజు, నేనే మంత్రి అంటూ వ్యాఖ్యానించడం హాస్యస్పదం. కాలనీవాసులు తెలిపిన వివరాల ప్రకారం ఎలమందల సత్యం వారి కుమారులు డ్రైనేజి స్థలంలో అక్రమగోడ నిర్మిస్తూ ఇటు అధికారులను, అటుగ్రామ పెద్దలను లెక్కచేయకుండా మీకు దిక్కున్నకాడ చెప్పుకోండి అంటూ సవాలు విసురుతున్నట్టు సమాచారం. కాలనీవాసులు సంబంధిత అధికారులను సంప్రదించగా సంబంధిత అధికారులు ఆ యజమానికి నోటీసులు ఇచ్చి చేతులు దులుపుకున్నట్టు సమాచారం. డ్రైనేజీ మురికినీరు, డ్రైనేజీ కాలువలో కలవకుండా అడ్డుగా ప్రహరి గోడ నిర్మించడంతో ఆమురికి నీరు మిషన్ భగీరథ పైపుల్లో చేరి త్రాగునీరు కలుషితం కావడంతో ఆ నీరు తాగిన వారికి అనారోగ్య సమస్యలు వ్యాపిస్తున్నట్టు తెలుపుతున్నారు. సంబంధిత అధికారులు చోద్యం చూడటం ఆపి ఆ అక్రమగోడ నిర్మాణాన్ని తొలగించవలసిందిగా కాలనీవాసులు ఈ సందర్భంగా కోరుతున్నారు.

# నూతన సిఎస్ఐ చర్చిల నిర్మాణానికి శంకుస్థాపన



**చర్ల ఫిబ్రవరి 19 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం లోని కలివేరు గ్రామంలో సీఎస్ఐ పౌలు చర్చి నిర్మాణం కోసం శంకుస్థాపన చేసిన డోర్నకల్ అధ్యక్ష మండలం బిషప్ రైట్ రెవరెండ్ డాక్టర్ కె. పద్మారావు తండ్రి, తేగడ గ్రామంలో నూతనంగా నిర్మించిన సిఎస్ ఐ జోషఫ్ చర్చిని ప్రారంభించారు. లింగాపురం గ్రామంలో నూతనంగా నిర్మించిన సీఎస్ఐ కల్వరి చర్చిని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో చర్ల పాస్ట్రేట్ కమిటీ చైర్మన్ రెవరెండ్ ఎల్. జెర్మియా, తేగడ, చర్ల పాస్ట్రేట్ కమిటీ కార్యదర్శులు టి. అజయ్, ప్రభుదాస్, కోశాధికారులు, దొడ్డా. జేమ్స్ స్టోన్, నిట్ట రాజు తదితరులు పాల్గొన్నారు

# భద్రాచలంలో చైన్ స్నాకింగ్ చోరీ

**భద్రాచలం ఫిబ్రవరి 19 నవభూమి ప్రతినిధి:** స్థానిక మహిళ మెడలో గొలుసును గుర్తు తెలియని దండలు లాక్కుని వెళ్లిన సంఘటన భద్రాచలం పట్టణంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం భద్రాచలం పట్టణం ఇందిరా మార్కెట్ రోడ్ లో గల కిరణా దుకాణంలో వాటర్ బాటిల్ కొనడానికి వచ్చిన గుర్తు తెలియని వ్యక్తులు షాపు యజమానురాలు మెడలో సుమారు 7 తులాల బంగారం పోలీసులు లాక్కొని పరారయ్యారు. బాధితులు వెంటనే 100కు డయల్ తెలియజేయడంతో పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ జరుగుతున్నట్లు సమాచారం. ఇంకా వివరాలు తెలియాల్సి ఉంది

# కిష్టారం బాధితులను సింగరేణి యాజమాన్యం ఆదుకోవాలి

- సింగరేణిపై నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్‌కు ఫిర్యాదు చేస్తాం.
- బిజెపి నేత పొంగులేటి సుధాకర్ రెడ్డి





**సత్తుపల్లి నవభూమి ఫిబ్రవరి 19:** సత్తుపల్లి సింగరేణి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కూల్ హేండిలింగ్ ప్లాంట్,కూల్ స్క్రీనింగ్ ప్లాంట్ తీవ్రమైన వాయు కాలుష్యం వెదజల్లుతోందని బిజెపి నేత పొంగులేటి సుధాకర్ రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో బాధితులను కలుసుకొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సింగరేణి యాజమాన్యం న్యాయం చేయకపోతే బాధితులు తరపున నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ను ఆశ్రయిస్తానన్నారు. సైలో బంకర్ పుణ్యమా అని కిష్టారం,లంకపల్లి, జలగం నగర్,రేజర్ల,ఎన్టీఆర్ కాలనీ,వెంగళరావు నగర్ కాలనీ,చౌడారం ప్రాంతాల ప్రజలు అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. ఈ ప్లాంట్ నుంచి బయటికి వచ్చే ధూళి దుమ్ము కాలుష్యం వలన అక్కడి ప్రజలు శ్వాస కోశ సమస్యలతో పాటు చర్మవ్యాధులతో అవస్థలు పడుతున్నా అధికార యంత్రాంగం పట్టించుకోవడం లేదన్నారు. ఇప్పటివరకు అనారోగ్య పాలై సుమారు 25 మంది వరకు ప్రాణాలు కోల్పోయారన్నారు. గత పది రోజులుగా నిరసన కార్యక్రమం చేపట్టినప్పటికీ బాధితుల వేదన ఎవరూ గుర్తించడం లేదన్నారు. భారతీయ జనతా పార్టీ నిరసన శిబిరానికి వెళ్లి ఆ గ్రామ ప్రజలకు మద్దతు తెలపారు. ఈ సందర్భంగా ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వరరావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈవి రమేష్ మాట్లాడుతూ కిష్టారం గ్రామ ప్రజలకు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజ్ ద్వారా సురక్షిత ప్రాంతంలో ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేశారు. నిరసన శిబిరంలో ఉన్న బాధితుల రోదన వింటుంటే కడుపు తరుక్కుపోతుందన్నారు. చాలామందికి కిడ్నీలు పాడయ్యాయన్నారు. గుండె సంబంధ వ్యాధిగ్రస్తుల సంఖ్య పెరుగుతుందన్నారు. అనేకమంది బైపాస్ సర్జరీ,స్తంట్లు వేయించుకున్నారన్నారు. లంగ్ ఇన్ఫెక్షన్స్ విపరీతంగా వచ్చాయన్నారు. సింగరేణి యాజమాన్యానికి ఎన్నిసార్లు చెప్పినా పెడచెవిన పెడుతుందన్నారు. వాళ్ల సమస్యలను అసలు సమస్యలుగా గుర్తించడం లేదన్నారు. ఈ ప్లాంట్ దాదాపు 400 కోట్ల రూపాయలతో కలకత్తా బేసిడ్ కంపెనీకి కాంట్రాక్టు ఇస్తే నాసిరకంగా నిర్మాణం చేపట్టడం వలన 2 సంవత్సరాలకే నెర్రెలు విచ్చి అధిక శాతం లో దుమ్ము ధూళి బయటకు వస్తుందని విమర్శించారు.ఈ శిబిరం నుంచి జాతీయ నాయకులు మాజీ ఎమ్మెల్సీ శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి గారికి ఫోన్ ద్వారా సమాచారం అందించగా వెంటనే స్పందించిన సుధాకర్ రెడ్డి సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాంతో మాట్లాడటం జరిగిందన్నారు. రోజు 10,000 మెట్రిక్ టన్నుల బొగ్గు ఉత్పత్తి చేసే ప్లాంటుకు 24 గంటలు 20 మంది అనుభవం ఉన్న టెక్నీషియన్స్ తో పర్యవేక్షణ చేయించి వాటర్ పంపింగ్ చేయించాలి అని చెప్పారన్నారు . ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్ర విచారణ జరిపించి ప్రభుత్వ సొమ్ము వృధా చేసిన ప్లాంట్ కాంట్రాక్టర్ పై చర్య తీసుకోవాలని కోరారు. ఈ ప్రాంతంలో 24 గంటలు పనిచేసే వైద్యశాలను సింగరేణి యాజమాన్యం ఏర్పాటు చేయాలన్నారు. హెల్త్ క్యాంపులు నిర్వహించాలని లక్ష మొక్కలు నాటించాలన్నారు.స్పందించిన చైర్మన్ బలరాం ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారన్నారు.ఈ సమస్యపై కేంద్ర బొగ్గు గనుల శాఖ మాత్యులు కిషన్ రెడ్డి, కేంద్ర కార్మిక పర్యావరణ శాఖ మాత్యులు భూపేంద్ర యాదవ్ లను కలిసి ప్రత్యేకంగా సమస్యను వివరించి బాధితులకు న్యాయం చేపిస్తానని పొంగులేటి సుధాకర్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ భాస్కరిణి వీరంరాజు, జిల్లా కార్యదర్శి సుదర్శన్ మిశ్రా, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మట్ట ప్రసాద్, సత్తుపల్లి మండల, టౌన్ అధ్యక్షులు పాలకొల్లు శ్రీనివాస్, విజయ్, వసంతరావు రెహమతుల్లా, శేషగిరి, శివ తదితరులు పాల్గొన్నారు.

# తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలి

- విద్యతోనే భవిష్యత్తు బాగుంటుంది
- జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆకస్మిక తనిఖీలో కలెక్టర్ జితేష్ వి.పాటిల్





**కొత్తగూడెం ఫిబ్రవరి 19 నవభూమి ప్రతినిధి:** విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. బుధవారం లక్ష్మీదేవి పల్లి మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ తనిఖీలో భాగంగా పాఠశాలలోని పదవ తరగతి గదిలో విద్యార్థులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కృషి,పట్టుదల క్రమశిక్షణతో పదవ తరగతిలో విజయం సాధించి భవిష్యత్తులో ఏం చదవాలి అనే లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ దిశగా ముందుకు వెళ్లాలని విద్యార్థులకు సూచించారు.తల్లిదండ్రులు ఎన్నో ఆశలు పెట్టు కుని తమ పిల్లలు బాగా చదవాలని పాఠశాలలకు పంపు తుంటారని విద్యార్థులు తమ తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా బాగా చదివి ఉన్నత శిఖరాలను అవరోధించాలన్నారు. భవిష్యత్తులో ఏమి చదువుతారని, ఏ గ్రూపు తీసుకుంటారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. కష్టపడి చదివే విద్యతోనే భవిష్యత్తు బాగుంటుందని తెలిపారు. పరీక్షలకు కొన్ని రోజుల సమయం ఉన్నందున సమయాన్ని వృధా చేయకుండా చదవాలన్నారు. పరీక్ష సమయంలో ఒత్తిడికి గురి కాకుండా ఏదైనా సందేహాలు ఉంటే ఉపాధ్యాయులు అడిగి నివృత్తి చేసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులు ప్రతి ఒక్క విద్యార్థి మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకొని 100% ఉత్తీర్ణత కు కృషి చేయాలని ఆదేశించారు. అనంతరం తొమ్మిదవ తరగతి గదిలో విద్యార్థులతో మమేకమై వారికి మెనూ ప్రకారం భోజనం అందుతుందా, ఉపాధ్యాయులు పాఠాలు ఎలా చెబుతున్నారు అని ఆరా తీశారు. పాఠశాలలో ఏర్పాటుచేసిన ఫేషియల్ రికగ్నైజేషన్ సిస్టం ఎఫ్ ఆర్ ఎస్ లో హాజరును ఎలా నమోదు చేస్తున్నారు అని అధికారులు అడిగి, ప్రతిరోజు నమోదు కచ్చితంగా చేయాలని, ఆపార్ నమోదు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. వంట గదిలో రాళ్ల పొయ్యి మీద వంట వండటానికి గమనించిన కలెక్టర్ రాళ్ళకు బదులు ఐరన్ తో చేసిన పొయ్యిలను ఉపయోగించాలని సూచించారు. పాఠశాల ఆవరణలో నాటిన మొక్కలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. మునగ మరియు కరివేపాకు ను వంటలలో ఉపయోగిస్తున్నారా అని అధికారులను అడిగి, విద్యార్థులకు ఆహారంలో వీటిని ఉపయోగించడం ద్వారా విద్యార్థుల ఆరోగ్యానికి ఎంతో మేలు జరుగుతుందని కాబట్టి వంటలో ఉపయోగించాలని సూచించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది పాఠశాలలో సైన్స్ ల్యాబ్ నిర్మాణం, రెండు బిల్డింగుల మధ్య రేకుల షెడ్డు నిర్మాణం ఆవశ్యకతను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. స్థానిక ఎంఈఓ ద్వారా సైన్స్ ల్యాబ్, రేకుల షెడ్డు నిర్మాణానికి ప్రణాళికలు రూపొందించి నివేదిక సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ తనిఖీలో కలెక్టర్ వెంట పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొండలరావు, ఎంపీడీవో చలపతి, గ్రామ పంచాయతీ సెక్రెటరీ సాంబయ్య, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన 2008 డీఎస్సీ అభ్యర్థులు



**ఏనుకూరు, నవ భూమి, ఫిబ్రవరి 19 :** రాష్ట్రవ్యాప్తంగా డీఎస్సీ 2008 మెరిట్ అభ్యర్థులు 1382 మందికి నియామక పత్రాలను అందజేసినందుకు ఉమ్మడి ఖమ్మం జిల్లా డీఎస్సీ 2008 మెరిట్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు రేగళ్ల శేష సీఎం రేవంత్ రెడ్డి అభ్యర్థుల అందరి తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఖమ్మంలో 45 మందికి 35 అభ్యర్థులకు మరియు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 91 మంది అభ్యర్థులు నియామక పత్రాలు పొందినట్టు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా మంగళవారం నియామక ప్రక్రియ పూర్తి అయిందన్నారు. ఖమ్మం డిఈఓ సోమశేఖర శర్మ మరియు కొత్తగూడెం డీఈవో ఎం వెంకటేశ్వర చారి, ఐ టి డి ఏ పి ఓ అధికారులకు డీఎస్సీ 2008 అభ్యర్థుల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఉద్యోగ నియామక పత్రాలు పొందుటలో సహకరించిన అన్ని ఉపాధ్యాయ సంఘాలకు సైతం కృతజ్ఞతలు తెలిపారు .భవిష్యత్తులో మేము పొందిన ఉద్యోగాలను సర్వీస్తో కూడిన రెగ్యులర్ కొరకు మా పోరాటం కొనసాగిస్తామన్నారు. నియామక పత్రాలను పొందిన అభ్యర్థుల అందరకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# 64 కేజీల గంజాయి పట్టివేత

## టాటా సఫారీ స్వాధీనం - ఒక వ్యక్తి అరెస్ట్



**మణుగూరు ఫిబ్రవరి 19 నవభూమి ప్రతినిధి:** ఆంధ్ర-ఒరిస్సా సరిహద్దు అటవీ ప్రాంతం నుంచి బెంగళూరు కు టాటా సఫారీ కారులో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని బుధవారం ఎక్సైజ్ పోలీసులు పట్టుకున్నారు. ఆంధ్ర-ఒరిస్సా బోర్డర్ నుంచి బెంగళూరు కు గంజాయి అక్రమ రవాణా జరుగుతుందన్న సమాచారం మేరకు, కొత్తగూడెం ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్, మణుగూరు ఎక్సైజ్ స్టేషన్ టీమ్స్ మణుగూరు లోని రథంగుట్ట అర్బన్ పార్క్ వద్ద తనిఖీలు చేపట్టారు. అనుమానంగా వచ్చినటువంటి టాటా సఫారీ కారును తనిఖీ నిర్వహించగా అందులో గంజాయి ఉన్నట్లు గుర్తించారు. గంజాయిని తూకం వేయగా 64 కేజీలుగా ఉన్నట్లు ఎక్సైజ్ పోలీసులు నిర్ధారించారు. గంజాయి తో పాటు టాటా సఫారీ వాహనాన్ని, ఒక మొబైల్ ఫోన్ను స్వాధీన పరచుకుని, ఒక వ్యక్తిని అరెస్ట్ చేశారు. స్వాధీన పరచుకున్న వాటి విలువ కలిపి రూ. 19.10 లక్షలు గా ఉంటుందని అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిడెంట్ కరమ్ చంద్ తెలిపారు. అరెస్టు కాబడిన వ్యక్తి కేరళ కు చెందిన మహ్మద్ జమీర్ గా ఎక్సైజ్ పోలీసులు తెలిపారు. ఈ తనిఖీల్లో సీఐ రాజిరెడ్డి, ఎస్.ఐ లు గౌతమ్, కిషోర్ బాబు, సిబ్బంది హబీబ్ పాషా, వెంకట నారాయణ, సుమంత్, ప్రసన్న, శ్రీను, ఆంజనేయులు, పార్థసారథి, రమేష్ పాల్గొన్నారు. గంజాయి పట్టుకున్నటువంటి టీమును ఎక్సైజ్ ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ విబి కమలాసన్ రెడ్డి, ఖమ్మం డివిజన్ డిప్యూటీ కమిషనర్ జనార్దన్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ గణేష్, లు పాల్గొన్నారు

# సీసీ రోడ్లతో అభివృద్ధి వేగవంతం

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 19 (నవభూమి ప్రతినిధి):** సీసీ రోడ్లతో అభివృద్ధి వేగవంతం అవుతుందని బీజేవైఎం ఇబ్రహీంపట్నం నియోజకవర్గ కన్వీనర్ వన్నవాడ రవీందర్ రెడ్డి అన్నారు. యాచారం మండలం నజ్దిక్ సింగారం గ్రామంలో ఎన్ఆర్ఈజీఎస్ నిధుల ద్వారా నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాల్లో రోడ్ల నిర్మాణం చేపట్టడం సంతోషకరమని అన్నారు. గ్రామంలో సీసీ రోడ్లను పరిశీలించిన అనంతరం నిధులు కేటాయించిన కేంద్ర ప్రభుత్వానికి..

# కేంద్ర బడ్జెట్ కార్పొరేట్ శక్తుల అనుకూల బడ్జెట్

- ప్రజా వ్యతిరేక కేంద్ర బడ్జెట్‌ను వ్యతిరేకించండి
- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య డిమాండ్



**ములకలపల్లి ఫిబ్రవరి 19 నవభూమి:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్ ను వ్యతిరేకించాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు అన్నవరపు కనకయ్య డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా కేంద్ర బడ్జెట్ పై వామ పక్ష పార్టీల పిలుపులో భాగంగా బుధవారం మండల కేంద్రంలోని సిపిఎం, సిపిఐ, సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ పార్టీల ఆధ్వర్యంలో రహదారిపై ప్లకార్డులతో నిరసన తెలియజేసినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అన్నవరపు కనకయ్య హాజరై మాట్లాడారు. దేశంలో బిజెపి ప్రభుత్వం మతోన్మాద రాజకీయాలు చేస్తూ కార్పొరేట్ శక్తులకు దేశ సంపదను ఊడిగం చేస్తుందని ఆరోపించారు. కేంద్ర మంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో విద్య,వైద్య రంగాలకు వ్యవసాయ ఉత్పత్తులకు మొండి చేయి చూపిందని అన్నారు. ఈ బడ్జెట్ దేశ ప్రజలకు ఉపయోగపడే బడ్జెట్ లా లేదని కార్పొరేట్ దారులకు అనుకూలంగా కష్టజీవులకు వ్యతిరేకంగా ఉందని అన్నారు. పెట్రోలియం ఉత్పత్తులపై సెస్సు చార్జీలను రద్దు చేయాలి అని డిమాండ్ చేశారు. ప్రజా పంపిణీ వ్యవస్థను బలోపేతం చేసి దేశ ప్రజలకు ఆహార భద్రతను పెంచాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి పథకాన్ని పట్టణ ప్రాంతాలకు విస్తరింపజేసి గ్రామీణ ఉపాధి పనికి నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. సిపిఐ ఎంఎల్ మాసు లైన్ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు నూఫా భాస్కర్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగాల సంస్థలను ఆస్తులను ప్రైవేటీకరణ చేయడం ఆపాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ మహిళ శిశు సంక్షేమనికి బడ్జెట్ లో అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు అన్నవరపు సత్యనారాయణ, మండల కార్యదర్శి ముదిగొండ రాంబాబు,సిపిఐ మండల కార్యదర్శి ఎస్కే యూసుఫ్, నరాటి రమేష్, నిమ్మల మధు, నకిరేకంటి నాగేశ్వరరావు, గోపగాని లక్ష్మీ నరసయ్య, గడ్డం వెంకటేశ్వర్లు, తేజవత్ జగ్గు, వీరు, ఇమ్మానియేల్ తదితరులు పాల్గొన్నారు.

# బడ్జెట్ పద్దుల్లో మార్పులు చేయాలి

- చర్లలో వామపక్షాలు నిరసన



**చర్ల ఫిబ్రవరి 19 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండల కేంద్రంలో జరిగిన వామపక్షాల నిరసన కార్యక్రమంలో భద్రాచలం డివిజన్ కార్యదర్శి కల్లూరి వెంకటేశ్వరరావు పాల్గొని మాట్లాడారు. సామాన్యులు, రైతులు, కార్మికులు, అర్షకులకు వ్యతిరేకంగా బడ్జెట్ను రూపొందించారని మండిపడ్డారు.దేశంలో 200 మంది శత కోటీశ్వరులపై 4 శాతం సంపద పన్ను ప్రవేశ పెట్టాలని, కార్పోరేట్ పన్ను పెంచాలి చెప్పారు. వ్యవసాయ ఉత్పత్తులకు కనీస మద్దత్తు ధరకు హామీ కల్పించాలని,భీమా రంగంలో100 శాతం ఎఫ్డిఐ ఉపసంహరించాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, ప్రభుత్వ ఆస్తులను ప్రైవేట్ వారికి అప్పగించటం దేశానికి మంచిది కాదని ఆవేదన వ్యక్తం చేశారు.ఉపాధి హామి పథకం 50 శాతం నిధులు కేటాయింపులు పెంచి పట్టణాలకు కూడా వర్తింప చేయాలని, ఆరోగ్య, విద్యారంగాలకు జిడిపిలో 3 శాతం చొప్పున కేటాయించాలు చేయాలనీ, ప్రజాపంపిణీ వ్యవస్థను బలోపేతం చేసేందుకు ఆహార సబ్సిడీ పెంచాలన్నారు.ఎస్సి, ఎసిటి రంగాలకు, మహిళా, శిశు సంక్షేమానికి కేటాయింపులు పెంచాలని, స్కీం వర్కర్ల గౌరవ వేతనంలో కేంద్రం వాటాను పెంచాలని రాష్ట్రాలకు నిధులు పెంచాలని, పెట్రోలియం ఉత్పత్తులపై సెస్సులు, సర్ చార్జీలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో మార్పులు తీసుకొచ్చి నూతన పద్దులను ప్రవేశపెట్టాలని, లేదంటే వామపక్షాల ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు అడ్డగర్ల తాతాజీ, మండల కార్యదర్శి నూప పోతయ్య, ఉప్పులూరి నాగరాజు, తోట శ్రీనివాస్, చల్ల లక్ష్మీనారాయణ, మడకం శ్రీను, ఎర్రం వెంకటేశ్వరరావు, కనితి శ్రీను, పోడియం సీతయ్య, నాగేశ్వరరావు, నరసింహారావు, తేజ, సిపిఎం మండల కార్యదర్శి మచ్చా రామారావు, బాలాజీ, సమ్మక్క, భద్రకేళి, రమేష్, శ్యామ్, వెంకటేశ్వర్లు, వర్మ, మాస్ లైన్ నాయకులు దాసరి సాయన్న, చుక్కయ్య, సుజాత, సరళ, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా వ్యతిరేక బడ్జెట్‌కు నిరసనగా వామపక్షాల ఆందోళన

- కేంద్రంపై వామపక్ష నాయకుల ఫైర్



**భద్రాచలం ఫిబ్రవరి 19 నవభూమి ప్రతినిధి:** పార్లమెంటులో కేంద్ర ఆర్థిక శాఖామంత్రి నిర్మల సీతారామన్ ప్రవేశపెట్టిన ప్రజా కార్మిక రైతాంగ వ్యతిరేక బడ్జెట్ ను నిరసిస్తూ సిపిఎం, సిపిఐ, ప్రజాపంథా మాస్ లైన్ పార్టీల ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణం అంబేద్కర్ సెంటర్లోని అమరవీరుల స్థూపాల వద్ద నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం పట్టణ కార్యదర్శి గడ్డం స్వామి అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజె రమేష్, సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కల్లూరు వెంకటేశ్వర్లు, ప్రజా పందా జిల్లా నాయకులు కెచ్చల కల్పన లు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో కార్మికులు, రైతాంగం ,పేదల సమస్యలను విస్మరించిందని విమర్శించారు. కార్మికుల చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా తీసుకువచ్చిందని ఆ కోడ్ లనురద్దు చేసే ప్రస్తావన బడ్జెట్లో లేకపోవడం దారుణమని అన్నారు. గ్రామీణ పేదలకు ఉపాధి కల్పించే ఉపాధి హామీ చట్టం కు నిధులు కోత విధించిందని అనేక సంవత్సరాలుగా రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర చట్టం చేయాలని పోరాడుతున్నప్పటికీ ఈ బడ్జెట్ లో ఆ ప్రస్తావనే లేదని అన్నారు. దేశమంటే మట్టికాదో ఈ దేశమంటే మనసులో అని పార్లమెంటులో ప్రస్తావించిన నిర్మల సీతారామన్ కు బిజెపి కి ఈ దేశంలోని సామాన్య ప్రజలు మనుషులు కాదని కార్పోరేట్లో మాత్రమే వారి దృష్టిలో మనుషులని అందుకే కార్పొరేట్ ల కోసం 10 లక్షల కోట్ల రూపాయలు రాయితీలు కల్పించారని విమర్శించారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఒక్క రూపాయి కూడా నిధులు ప్రకటించలేదని తెలంగాణలో గెలిచిన 8 మంది ఎంపీలు ఇద్దరు కేంద్ర మంత్రులు గుడ్డి గుర్రం పళ్ళు తోముతున్నారా అని ప్రశ్నించారు. నిధులు రాబట్టటంలో బిజెపి ఎంపీలు మంత్రులు, వైఫల్యం చెందారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎంబీ నర్సారెడ్డి పార్టీ సీనియర్ నాయకులు జివిఎస్ శంకర్రావు, బిబిజి తిలక్ పార్టీ పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు వై వెంకట రామారావు, పి సంతోష్ కుమార్, సిపిఐ నాయకులు మా రెడ్డి శివాజీ సాధన పల్లి సతీష్ కుమార్, ప్రజా పందా మాస్ లైన్ నాయకులు శివకుమార్, సిపిఎం పట్టణ కమిటీ సభ్యులు యు జ్యోతి, ఎన్ నాగరాజు,డి రాఘవయ్య, కే శ్రీనివాస్, భూపేంద్ర, అజయ్ కుమార్, ఎన్ వి ఎస్ నారాయణ, ఏ రత్నం, జి రాధా తదితరులు పాల్గొన్నారు.

# ఓంకారేశ్వరిని ప్రశంసించిన ఎమ్మెల్యే కూనంనేని



**కొత్తగూడెం ఫిబ్రవరి 19 నవభూమి ప్రతినిధి:** సంత్ శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ జయంతి సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో గోరియా తండా కు చెందిన బానోత్ మోహన్ కుమార్తె ఓంకారేశ్వరి సాంప్రదాయ బంజారా దుస్తులు ధరించి సాంస్కృతిక ప్రదర్శన ఇచ్చారు. ఓంకారేశ్వరిని కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబాశివరావు అభినందనలు తెలిపారు. చక్కటి ప్రదర్శన ఇచ్చిందని, పుష్ప సినిమా హీరోయిన్ కు ఏ మాత్రం తీసిపోదని కితాబిచ్చారు.

# డైరెక్టర్ పిపికి సన్మానం



**కొత్తగూడెం ఫిబ్రవరి 19 నవభూమి ప్రతినిధి:**–డైరెక్టర్ ప్రాజెక్ట్ ప్లానింగ్ కే వెంకటేశ్వర్లు ను ని బీసీ అండ్ ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్పొరేట్ సెంట్రల్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సింగరేణి అధికారులు, కార్మిక సోదరులు సెక్రెటేడ్ స్టాఫ్ సుమారు 100 మంది పైగా కలిసి వారికి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఏ నాగేశ్వరరావు, జనరల్ సెక్రెటరీ ఎం రమేష్, వైస్ ప్రెసిడెంట్ బి.వి రావు, జైహింద్ సెక్రటరీ కె వి ప్రకాష్, చీఫ్ లైసెన్స్ ఆఫీసర్ పి హరి శంకర్, అధికారులు ఎం మల్లేశం శ్రీనాథ్, శ్రీనివాస్, కిరణ్, బాలకృష్ణ, కే శ్రీనివాస్, వెంకట స్వామి, ప్రియాంక, నిషా తదితరులు పాల్గొన్నారు

# సింగరేణి డైరక్టర్ పీపీ వేంకటేశ్వర రావుకు గుర్తింపు కార్మిక సంఘం నాయకుల సన్మానం

## సింగరేణి అభివృద్ధికి కొత్త బావులు తీసుకురండి



**కొత్తగూడెం ఫిబ్రవరి 19 నవభూమి ప్రతినిధి:**–సింగరేణిలో డైరెక్టర్ పిపి బాధ్యతలను చేపట్టిన కొప్పుల వెంకటేశ్వరరావును గుర్తింపు కార్మిక సంఘం సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో బుధవారం సన్మానించారు. గతంలో ఆయన పీవీకే గని మరియు వికె 7 గని ఏజెంట్ గా విజయవంతంగా బాధ్యతలు నిర్వహించి నేడు సింగరేణిలో అత్యున్నత డైరక్టర్ పదవిని చేపట్టడం పట్ల ఏఐటీయూసీ కొత్తగూడెం ఏరియా కార్పొరేట్ బ్రాంచ్ నాయకులు సంతోషం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. సింగరేణి కి కొత్త బొగ్గుబావులు తీసుకురావడానికి కృషి చేసి సింగరేణినీ మరింత అభివృద్ధి పరచాలని నాయకులు కోరారు. సంస్థలో పెండింగ్ లో ఉన్న పలు సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. ఈ సన్మాన కార్యక్రమంలో సెంట్రల్ అర్గనైజింగ్ కార్యదర్శి జి. వీరస్వామి, కేజిఎం ఏరియా, కార్పొరేట్ బ్రాంచ్ కార్యదర్శులు ఎస్. వి. రమణమూర్తి, జె.గట్టయ్య, కే జి ఎం ఏరియా, కార్పొరేట్ ఏరియా వైస్ ప్రెసిడెంట్లు కత్తెర్ల రాములు, క్రిస్టఫర్, కే జి ఎం ఏరియా ఆఫీస్ బేరర్స్ ఎస్ నాగేశ్వరావు, సందెబోయిన శ్రీనివాస్, వీకే వర్క్ షాప్ ఫిట్ కార్యదర్శి మధు కృష్ణ, కార్పొరేట్ ఏరియా సివిల్ ఫిట్ కార్యదర్శి జే. రమేష్, కార్పొరేట్ ఏరియా ఆఫీస్ బేరర్ నితిన్ కుమార్ పాల్గొన్నారు.

# సేవాలాల్ మహారాజ్ ఆశీస్సులు అందరిపై ఉండాలి

- భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్
- ఇల్లెందు క్రాస్ రోడ్డులో ఠాను నాయక్ విగ్రహం ఏర్పాటు చేయాలి
- కలెక్టర్‌ను కోరిన సేవాలాల్ జయంతి కన్వీనర్ రమేష్ రాథోడ్









**కొత్తగూడెం ఫిబ్రవరి 19 నవభూమి జిల్లా బ్యూరో:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలో సంత్ శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ 286వ జయంతి వేడుక అధికారికంగా కొత్తగూడెం నియోజకవర్గస్థాయిలో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఏమ్మెల్యే కూనంనేని సాంబాశివరావు, వైరాఏమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్, జిల్లా కలెక్టర్ జితేష్ విపాటిల్, సేవాలాల్ జయంతి కన్వీనర్ రమేష్ రాథోడ్, భూక్యా శ్రీనివాస్ నాయక్, యస్కె సాబీర్ పాషా, నాగ సీతారాములు, అన్నీ మండలాల ఎంపిడిఓలు, తహసీల్దార్, మున్సిపల్ కమిషనర్లు అన్ని గిరిజన సంఘాల ఉద్యోగ, ఉపాధ్యాయ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహారాజ్ భోగ్ బండారో కార్యక్రమాన్ని పూజారి భోజ్య నాయక్ జరిపించారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ రాజకీయ హత్యలు లేని సామాజిక వర్గంగా, వ్యవసాయం ప్రధానంగా జీవించే బంజారాలతో నాకు కొన్నేళ్లుగా అనుబంధం ఉందని పేర్కొన్నారు. అనంతరం వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ అన్ని కుల సంఘాల నాయకులు ఐక్యతతో వెనుక బడిన వారి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ జితెష్ వి పాటిల్ మాట్లాడుతూ గొర్ బోలి గురించి, గిరిజన సంప్రదాయం గురించి వివరంగా చెప్పారు. మహిళలతో సంప్రదాయ నృత్యం చేసారు, సేవాలాల్ మహారాజ్ ఆలోచనలు బంజారాతో పాటు మిగతా అన్నీ పాటించి, చెప్పిన నియమాలు అన్ని వర్గాల వారికి ఆదర్శ మార్గం అని కొనియాడారు. ఈ కార్యక్రమం డ్యాన్స్, ఆట పాటలతో కొనసాగింది. వచ్చిన అందరికి భోజన సౌకర్యం అధికారులు కల్పించారు. ఇల్లందు క్రాస్ రోడ్డులో ఠాను నాయక్ విగ్రహం ఏర్పాటు చేయాలి: రమేష్ రాథోడ్ ఈ సందర్భంగా ఇల్లందు క్రాస్ రోడ్డు లో ఠాను నాయక్ జంక్షన్, విగ్రహ ఏర్పాటు చేయాలనీ, జిల్లాకు గాను కలెక్టర్ కార్యాలయం సమీపంలో సేవాలాల్ బంజారా భవనం ఏర్పాటు చేయాలనీ జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం అందించారు. సాబీర్ పాషా, నాగ సీతారాములు ఎల్ హెచ్ పి ఎస్ రాజేష్ నాయక్, బానోతు రమేష్ నాయక్ అడ్వొకెట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఏజెన్సీ పరిరక్షణ సమితి లాల్ సింగ్ నాయక్, బంజారా సంఘం దేవిలాల్, సేవాలాల్ సేన శివ నాయక్, కుషా నాయక్, కన్సిరాం నాయక్, భరత్ బానోత్, ఇస్లావత్ రాజేష్ నాయక్, గుగులోత్ భద్రు, పరమేష్ అలాగే టియస్ టిటి యఫ్ బానోత్ రాములునాయక్, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ చౌహాన్, బాబూలాల్ నాయక్, అశోక్ చౌహాన్, భూక్యా రాంబాబు భాస్కర్ నాయక్, మాలోత్ నాగేశ్వరరావు, మంగీలాల్ భూక్యా శ్రీనివాస్, ఉపేందర్, రాంబాబు, రాజా యూటీఫ్ నాయక్, హీరోలాల్ నాయక్, రవి నునవత్, ఇస్లావత్ రాందాస్ నాయక్. మాలోత్ రామనాథమ్, మాజీ ఎంపిటిసి, నునవత్ మోతిలాల్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

# సద్గురు సేవాలాల్ గిరిజనులు అందరికీ ఆదర్శం

- వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్





**ఏనుకూరు, నవభూమి, ఫిబ్రవరి 19 :** సద్గురు శ్రీ సేవాలాల్ మహారాజ్ గిరిజనులందరికీ ఆదర్శమని ఆయన స్ఫూర్తిని యువత ఆదర్శంగా తీసుకోవాలని వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాస్ నాయక్ అన్నారు. మండల పరిధిలోని హిమాంనగర్ గ్రామ శివారులో గల ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో సద్గురు సేవాలాల్ మహారాజ్ జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ పాల్గొని సేవలాల్ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు ఈ సందర్భంగా సేవాలాల్ సేన నాయకుల ఆధ్వర్యంలో భోగ్ బండారో నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో సేవాలాల్ జయంతిని నిర్వహించడం ఎంతో సంతోషకరమన్నారు. సేవాలాల్ చేసిన సేవలను ఆయన కొనియాడారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని ఆయన కోరారు. ఇందిరమరాజ్యంలోనే గిరిజనులకు ప్రత్యేకంగా ఐటిడిఏ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గ ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండి అండగా ఉంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన వైరా నియోజకవర్గ ఇన్చార్జ్ రాజేంద్ర నాయక్, మండల అధ్యక్షుడు భూక్య నాగేంద్రబాబు నాయక్, నాయకులు గుగులోత్ లచ్చిరాం నాయక్, బానోతు రామారావు, శెట్టిపల్లి వెంకటేశ్వరరావు, స్వర్ణ నరేందర్, భూక్య లాలు నాయక్, వేముల కృష్ణ ప్రసాద్, సక్రు నాయక్, వీరు నాయక్, కిషన్ నాయక్, భామ్న నాయక్, సేవియా నాయక్, చందులాల్, హరిలాల్, మేడ ధర్మారావు, ముక్తి వెంకటేశ్వర్లు, బానోత్ శ్రీకాంత్, శోభన్ నాయక్, సర్దార్ బాబు, బగ్గు తదితరులు పాల్గొన్నారు.

# 11 లక్షల విలువ చేసే గంజాయి పట్టివేత

## జిఆర్‌పి సీఐ అంజలి




**ఖమ్మం (క్రైం), నవభూమి, ఫిబ్రవరి 19:** ఒరిస్సా నుంచి మహారాష్ట్ర లోని ముంబైకు నిషేధిత గంజాయిని తరలిస్తున్న వ్యక్తిని ప్రభుత్వ రైల్వే పోలీసులు పట్టుకున్నారు. దీనికి సంబంధించి జిఆర్పి సిఐ ఎన్ అంజలి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మహారాష్ట్ర లోని సెలు తాలూకా కేతిబ్ మొహల్లా గ్రామానికి చెందిన షేక్ నసిరుద్దిన్ స్థానికంగా కూలి పనులు చేస్తే జీవిస్తున్నాడు. మద్యానికి బానిసై ఖర్చులకోసం గంజాయిని విక్రయిస్తూ అవసరాలు తీర్చుకుంటున్నాడు. ఒరిస్సా రాష్ట్రం మల్కాజ్ గిరి లో తక్కువ ధరకు గంజాయిని కొనుగోలు చేసి మహారాష్ట్రలోని ముంబైలో ఎక్కువ ధరకు అమ్మకాలు సాగిస్తున్నాడని తెలిపారు. ఈ క్రమంలో ఒరిస్సా నుంచి గంజాయిని కొనుగోలు చేసి బరంపురంలో ముంబై వెళ్లేందుకు కోణార్క్ ఎక్స్ ప్రెస్ ఎక్కాడు. టికెట్ లేకుండా ప్రయాణిస్తుండటంతో తనిఖీకి వచ్చిన టికెట్ కలెక్టర్ ను చూసి ఖమ్మంలో దిగి మరో రైలు ఎక్కాలని భావించి ఖమ్మంలో దిగాడని తెలిపారు. ఖమ్మం రైల్వే స్టేషన్లో లోని నెంబర్ ప్లాట్ ఫామ్ పై అనుమానాస్పదంగా సంచరిస్తున్న నసిరుద్దీన్ ను చూసిని రైల్వే పోలీసులు అతనిని పట్టుకొని అతని వద్ద ఉన్న బ్యాగులు తనిఖీ చేయగా గంజాయి కనిపించడంతో జి ఆర్ పి పోలీస్ స్టేషన్ కు తరలించి విచారించగా గంజాయి విక్రయాల విషయం బయటపడిందని సీఐ అంజలి తెలిపారు. అతని నుంచి 11 లక్షల 58 వేల రూపాయల విలువ చేసి 46 కేజీల గంజాయిని స్వాధీనం చేసుకొని కేసునమోదు చేసి కాజీపేట రైల్వే కోర్టుకి రిమాండ్ కు తరలించినట్లు ఆమె వెల్లడించారు. ఈ దాడుల్లో జి ఆర్ పి ఎస్ ఐ జే సురేష్, సిబ్బంది ఉన్నట్లు పేర్కొన్నారు.

# ఘనంగా చత్రపతి శివాజీ జయంతి వేడుకలు





**ఖమ్మం రూరల్, నవభూమి, ఫిబ్రవరి 19:** స్థానిక ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని వరంగల్ క్రాస్ రోడ్ లో చత్రపతి శివాజీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. అక్కడి యువత సుమారు 100 ద్విచక్ర వాహనాలతో జాతీయ రహదారితో పాటు వీధులలో జెండాలు పట్టుకుని ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బియ్యాల రాజు, కోటయ్య, శ్రీకాంత్ ,అక్రమ్, ఉదయ్ కుమార్, రిషి, రోనక్ కుమార్, సన్నీ టీం పాల్గొన్నారు.

# ఎండిపోతున్న పంట పొలాలు కాపాడాలి



**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 19 :** కట్లేరు ప్రాజెక్టు కింద వేలాది ఎకరాల మొక్కజొన్న వరి పంట పొలాలు నీళ్లు లేక ఎండి పోతున్నాయని సాగర్ జలాలను వెంటనే విడుదల చేసి ఎండిపోతున్న పంట పొలాలను కాపాడాలని రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య,సిపిఎం పార్టీ మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని మామునూరు గ్రామంలో నీళ్లు లేక ఎండిపోతున్న మొక్కజొన్న,మాగాణి పంట పొలాలను సిపిఎం పార్టీ ఆధ్వర్యం లో బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కట్లేరు ప్రాజెక్టు ఆయకట్టు కింద సుమారు 6000 ఎకరాల పొలాలు రైతులు సాగు చేస్తూ జీవనం కొనసాగిస్తున్నారని ప్రాజెక్టులో నీళ్లు లేక పొలాలు నెర్రలు బారి ఎండి పోతున్నాయని రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని లంకా సాగర్ ద్వారా కట్లేరుకు నీళ్లు వదిలి పంట పొలాలను రైతులను కాపాడాలని డిమాండ్ చేశారు. ప్రాజెక్టులో పేరుకు పోయిన చెత్త,కలుపు మొక్కలనుతొలగించి నీటి సామర్థ్యాన్ని పెంచేందుకు స్థిరీకరించాలని అన్నారు. నాగార్జునసాగర్ జలాలను విడుదల చేసి పంట పొలాలను కాపాడా లని రైతులు ఆవేదన వ్యక్తపరుస్తున్నట్టు తెలిపారు. ఇరిగేషన్ శాఖ అధికారులు రైతాంగ సమస్యలను పట్టించుకోకుండా మొద్దు నిద్ర పోతున్నారని విమర్శించారు. అధికారులు ప్రజాప్రతినిధులు క్షేత్రస్థాయి లో పరిశీలించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు గొల్లపూడి పెద్ద కోటేశ్వర రావు,రైతులు కన్నెబోయిన శ్రీని వాసరావు,గొల్లపూడి హరి నారాయణ, అమల,బాపయ్య,మోక్షనందం,గోపి,కొమ్మి నేని రామారావు,నాగేశ్వరరావు,శీలం రంగారావు,రైతులు పాల్గొన్నారు.

## నిరంతర విద్యుత్ అందించాలి

# తాగునీటి సరఫరా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

- ఎన్నికల కోడ్ ముగిశాక రేషన్ కార్డ్ల పంపిణీ
- ఎరువుల కొరత లేకుండా చూడాలి
- అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి
- టెలి కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం ఫిబ్రవరి 19 నవభూమి ప్రతినిధి:** అధికారులందరూ ప్రజలకు అందుబాటులో ఉంటూ అంతరాయం లేకుండా విద్యుత్ నిరంతరంగా సరఫరా అయ్యేలా చూడాలని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లాలోని విద్యుత్,త్రాగునీరు, సాగునీరు,రేషన్ కార్డ్ దరఖాస్తుల పరిశీలన, రైతు భరోసా దరఖాస్తుల నమోదు ప్రక్రియ ల పై అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అధనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈఓ నాగలక్ష్మి,, సంబంధిత జిల్లా అధికారులు, తాసిల్దారులు, ఎంపీడీవోలు, ఎంపీ ఓలు, ఎం ఏ ఓ లు, ఎంసీఎస్లు, డిఇలు, మిషన్ భగీరథ ,విద్యుత్ శాఖ ఏఈలతో టెలికాన్ కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ.. ప్రజల గృహ, వాణిజ్య అవసరాలకు అంతరాయం లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి విద్యుత్ సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆటో జనరేటర్లు అందుబాటులో కు తీసుకువచ్చేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రైతు భరోసా దరఖాస్తుల ఆన్లైన్ ప్రక్రియలో భాగంగా పార్షియల్ సబ్ డివిజన్ మార్కింగ్ ఆప్షన్ అందుబాటులోకి వచ్చినందున తాసిల్దారులు, మండల వ్యవసాయ అధికారులు తమ పరిధిలోని వ్యవసాయానికి యోగ్యం కానీ భూముల మార్కింగ్ ప్రక్రియను వారం రోజుల్లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. జిల్లాలో యూరియా ఎంత అందుబాటులో ఉంది ఎంత అవసరం పడుతుందో తగిన నివేదికల సమర్పించాలని, రైతులకు తగినంత ఎరువులు అందుబాటులో డేల చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. జిల్లాలోని సాగు అవసరాలకు నీరు అందేలా ఇరిగేషన్, మండల వ్యవసాయ అధికారులు, తాసిల్దార్లు సమన్వయంతో పర్యవేక్షించి చివరి రైతులకు కూడా సాగునీరు అందేలా చూడాలి అన్నారు. జిల్లాలో రైతు భరోసా ఫిర్యాదులపై సమగ్ర నివేదికలు మండల, జిల్లాస్థాయిలో అందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో త్రాగునీటి అవసరాలకు సరిపడా నీరు ఉందని కలెక్టర్ అన్నారు. త్రాగునీటి సరఫరా లో వచ్చే సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించడం ద్వారా వేసవిలో తాగునీటి సమస్యలు రాకుండా చూడాలని అన్నారు. మున్సిపల్ కమిషనర్లు, పంచాయతీ సెక్రటరీలు ఏ వార్డులో ఏ పంచాయితీలో త్రాగునీటి సరఫరాకు సమస్యలు ఉన్నాయో గుర్తించి వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. త్రాగునీటి ట్యాంకులను ప్రతినెల రెండు సార్లు శుభ్రం చేసి బ్లీచింగ్ చల్లాలని ఆదేశించారు. ఎంపీడీవోలు ఎంపీలు తమ పరిధిలోని పాత మోటర్లు బాగు చేసి వాటిని అదనంగా అందుబాటులో ఉంచుకోవాలని, ప్రతి గ్రామంలో 10 శాతం మోటర్లు ఘనంగా అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. చేతిపంపులు ఎక్కడైతే రిపేరు ఉన్నాయో గుర్తించి వాటిని రిపేర్లను వెంటనే పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్నందున కొత్త రేషన్ కార్డ్ ల పంపిణీ ఎన్నికల అనంతరం చేపడతామని కలెక్టర్ అన్నారు. మీ సేవలో కొత్త రేషన్ కార్డుల కొరకు వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిశీలన పూర్తి చెయ్యాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో సోలార్ పవర్ ప్లాంట్ ల స్థాపన కొరకు స్థల గుర్తింపును త్వరితగతిన పూర్తి చేయాలని కొత్తగూడెం,భద్రాచలం ఆర్డీవో లను ఆదేశించారు.

## ఉపాధ్యాయ అధ్యాపకుల సమస్యల పరిష్కారానికి

# జాక్తో బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి పూల రవీందర్‌ని గెలిపించండి



**ఫిబ్రవరి 19 నవభూమి ప్రతినిధి:**–తల్లాడ మండల కేంద్రంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎం పర్వత రెడ్డి, ఎస్ టి యు టీఎస్ రాష్ట్ర అధ్యక్షులు పర్వత రెడ్డి మాట్లాడుతూ శాసనమండలిలో ఉపాధ్యాయుల అధ్యాపకుల సమస్యలపై ప్రాతినిధ్యం జరగడం లేదని ఫలితంగా అనేక సమస్యలు పరిష్కృతంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కావున ఈనెల 27జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉమ్మడి వరంగల్ ఖమ్మం ,నల్గొండ, ఎమ్మెల్సీ అభ్యర్థి ఉపాధ్యాయ అధ్యాపక మిత్రులందరికీ ప్రాధాన్యత ఓటు పూల రవీందర్ కి వేసి గెలిపించవలసిందిగా అభ్యర్థించారు 317 జీవో స్థానికత కోల్పోయిన ఉపాధ్యాయులకు న్యాయం జరిగేలా సిపిఎస్ రద్దు కొరకై మరియు మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు జీరో వన్ జీరో ద్వారా వేతనాలు మంజూరు కేజీబీ ఉపాధ్యాయులకు మినిమం టైం స్కేల్ అదేవిధంగా వివిధ రకాలైన పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. గురుకుల పాఠశాలల సమయాన్ని 9 గంటల నుండి సాయంత్రం నాలుగున్నర వరకు మార్చాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ కరామతాలి చిరంజీవులు,ఉషశ్రీ, వెంకయ్య తదితరులు పాల్గొన్నారు

## పార్లమెంటు సభ్యులు ఆర్ఆర్ఆర్ జన్మ దిన వేడుకలు



**జూలూరుపాడు,ఫిబ్రవరి 19 (నవభూమి ప్రతినిధి):-**మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురామి రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు లేళ్ల వెంకట రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బాణాసంచా కాల్చి,కేక్ కోసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్,మాజీ ఎం పి టి సి దుద్దుకూరు మధు, సొసైటీ ఛైర్మన్ చీమల పాటి, బిక్షం,వేల్పుల నరసింహారావు,లాలు నాయక్,రామి శెట్టి నాగేశ్వర రావు,నవీన్ రాథోడ్,గుగులోత్ ప్రియాంక, ఆనగంటి లక్ష్మి, కొలిపాక వెంకటేశ్వర్లు, పార్టి అనుబంధ సంఘ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## కార్పోరేట్ బడ్జెట్‌ను వ్యతిరేకించడం వామపక్షాలు

### మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం



**జూలురుపాడు,ఫిబ్రవరి 19 (నవభూమి ప్రతినిధి):-** 2025-26 కేంద్ర బడ్జెట్ పేదలకు వ్యతిరేకంగా కార్పొరేట్ శక్తుల అనుకూల బడ్జెట్ అని నిరసిస్తూ మండల కేంద్రంలో వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ప్లకార్డులతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల పేద ప్రజలను బి జె పి ప్రభుత్వం విస్మరించిందని ఉపాధి హామీ,ఆహార భద్రత,రైతులకు ఎరువులపై సబ్సిడీలకు కోత పెట్టిందని సంపన్న వర్గాలకు పెద్ద పీత వేసిందని విమర్శించారు. బిజెపి అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలపై నేతలు ఘాటుగా ధ్వజమెత్తారు. కార్పొరేటు శక్తుల కోసం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఇదని కాకులను కొట్టి గద్దలకు వేసిన చందంగా పేదల పొట్టగొట్టి సంపన్న వర్గాలకు రాయితులు కల్పించి మోడీ,అమిత్ షా దేశాన్ని తెగ నమ్ముతూ కార్పొరేటు శక్తులకు పూడిగం చేస్తున్నారని విమర్శించారు. ఈ కార్య క్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కొండపల్లి శ్రీధర్, సిపిఐ మండల కార్యదర్శి గుండే పిన్ని వెంకటేశ్వర్లు,సిపిఐ ఎంల్, ప్రజ పంధా జిల్లా నాయకులు ఏదులాపురం గోపాలరావు,సిపిఐఎంల్ న్యూ డెమోక్రసీ మండల కార్యదర్శి వల్లోజీ రమేష్ సిపిఎం మండల కార్యదర్శి యాస నరేష్ తో పాటు నిరసన కార్యక్రమంలో సిపిఐ నాయకులు, యల్లంకి మధు,చాంద్ పాషా,వల్లమళ్ల సామేలు గుడిమెట్ల సీతయ్య, బడుగు వీరాస్వామి,గార్లపాటి శివకృష్ణ, పాలెపు ప్రభాకర్,కొండా హనుమంత్ రావు, ప్రజాపంధా నాయకులు రాయల సిద్దు,సిపిఐ ఎంల్ నాయకులు కూరాకుల నరసింహ రావు,జాటోతు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్‌ల పట్టివేత

**ఎర్రుపాలెం,నవభూమి,ఫిబ్రవరి 19:** మండల పరిధిలో అక్రమ ఇసుక రవాణా చేస్తున్న వారిపై బుధవారం కేసు నమోదు చేసి టాక్టర్లను పోలీస్ స్టేషన్ కు తరలించినట్లు ఎస్ఐ పి వెంకటేష్ తెలిపారు.పోలీసులు తెలిపిన వివరాలు భీమవరం హరిజనవాడ పరిధిలోని కట్లేరు ప్రాంతం నుండి అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న గోసవీడు,గంగదేవర పాడు గ్రామాలకు చెందిన ఇరువురిపై కేసు నమోదు చేసి ట్రాక్టర్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

# ఆకస్మిక తనిఖీలు చేసిన డీఎస్ఓ

- విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి
- డీఎస్ఓ చందన్‌కుమార్





**ఖమ్మం రూరల్, నవభూమి, ఫిబ్రవరి 19:** మండలంలో జిల్లా పౌరసరఫరాలశాఖ (డీఎస్ఓ) అధికారి చందన్‌కుమార్ బుధవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ముందుగా జలగంనగర్ పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. అనంతరం వరంగల్ క్రాస్‌రోడ్‌లోని రైస్‌మిల్లును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు ఎప్పటికప్పుడు ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన నిర్వహణపై తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మధ్యాహ్న భోజన ఏజెన్సీ నిర్వాహకులు విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని నాణ్యమైన బియ్యం, కూరగాయలు, గుడ్లు సరఫరా చేయాలన్నారు. ఎట్టి పరిస్థితుల్లో నాసిరకం సరుకులు వాడవద్దని హెచ్చరించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేశారు. భోజనం నాణ్యత పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. రైస్‌మిల్లు నిర్వాహకులు ప్రభుత్వ నిబంధనలకు లోబడి మిల్లులో సీఎంఆర్‌ఎఫ్ రైస్‌ను త్వరతిగతిన ప్రభుత్వానికి అందజేయాలన్నారు. ఎటువంటి లోటుపాట్లు జరిగినా మిల్లుల యజమానులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సీఎంఆర్‌ఎఫ్ రైస్‌లో నాణ్యత పాటించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన గడువులోపు ధాన్యాన్ని ప్రభుత్వానికి అందజేయకుంటే చర్యలు తప్పవన్నారు. ఇక నుంచి ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తామన్నారు. ఈ తనిఖీల్లో డీఎస్ఓ చందన్‌కుమార్‌తో పాటు సివిల్ సప్లయ్ రూరల్ డిప్యూటీ తహశీల్దార్ టి. విజయ్‌బాబు, అర్బన్ సివిల్ సప్లయ్ డిప్యూటీ తహశీల్దార్ మెచ్చు వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

# సమ సమాజ స్థాపనే కేవీపీఎస్ లక్ష్యం

- కేవీపీఎస్ జిల్లా నాయకులు బండి రమేష్







**ఖమ్మం రూరల్, నవభూమి, ఫిబ్రవరి 19:** సమ సమాజ స్థాపనే కుల వివక్ష వ్యతిరేక పోరాట సమితి(కేవీపీఎస్) లక్ష్యమని కేవీపీఎస్ జిల్లా నాయకులు బండి రమేష్ అన్నారు. మండలంలోని తెల్దారుపల్లి గ్రామంలో కేవీపీఎస్ ఖమ్మం రూరల్ మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం రాత్రి దళిత కాలనీలో బస చేశారు. దళిత కాలనీలో బస చేసేందుకు వచ్చిన బృందానికి కాలనీవాసులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో బండి రమేష్ మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి 77 ఏళ్లవుతున్నా నేటికీ సమాజంలో దళితులపై వివక్ష కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కుల రహిత సమాజం కోసం ప్రతి ఒక్కరూ పాటుపడాలని కోరారు. మతోన్మాద పార్టీలు కులం, మతం, ప్రాంతం పేరుతో ప్రజలను విభజించి, ప్రజల మధ్య వైశ్యమ్యాలు సృష్టిస్తూ తమ పబ్బం గడుపుక్కుంటున్నాయని విమర్శించారు. మనుషులంతా కులం, మతం, ప్రాంతం అనే బేధాలు లేకుండా సోదర భావంతో మెలగాలని సూచించారు. మోడీ అధికారం చేపట్టాక దళితులపై దాడులు, హత్యలు, అత్యాచారాలు పెరిగాయని విమర్శించారు. మనుషులంతా ఐక్యంగా ఉండి సమ సమాజ స్థాపనకు కృషి చేయాలని కోరారు. కేవీపీఎస్ ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించి సత్ఫలితాలు పొందామని, భవిష్యత్తులో అంతరాలు లేని సమాజం కోసం కేవీపీఎస్ రాజీలేని పోరాటాలు చేస్తుందన్నారు. ఈనెల 23న ఖమ్మం రూరల్ మండలంలోని నాయుడుపేట బైపాస్ వద్ద గల రామ్ లీలా ఫంక్షన్ హాల్ లో జరిగే పాలేరు డివిజన్ కేవీపీఎస్ మహాసభకు నియోజకవర్గంలోని దళితులంతా అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ మహాసభకు కేవీపీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు జాన్ వెస్లీ హాజరవుతున్నారని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా నాయకులు పాపిట్ల సత్యనారాయణ, కొమ్ము శ్రీను, సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు అరేంపుల ఉప్పలయ్య, పగిడిపల్లి వెంకటరావు, పెండ్యాల సుమతి, మడిపల్లి వెంకన్న, మల్లెబోయిన రాజశేఖర్, పగిడిపల్లి ఉపేందర్, గుంటి వెంకటరత్నం, ఐద్వా నాయకులు టేకుమట్ల సీతమ్మ, గజ్జి భారతమ్మ, దుంపల గ్రేస్ మణి, రాజేశ్వరి, సావిత్రి, సైదమ్మ, సరస్వతీ, వాణి, వీరమ్మ,స్వర్ణ, ఉష, ఉమ,
లక్ష్మీ, పద్మ, అనసూర్య, సుజాత తదితరులు పాల్గొన్నారు

# మహాశివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక మహెూత్సవం

**హైదరాబాద్, ఫిబ్రవరి 19, నవభూమి ప్రతినిధి-** మహాశివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక మహెూత్సవం శ్రీ చాముండేశ్వరి అనుగ్రహ పీఠం ఆధ్వర్యంలో మహాశివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక కార్యక్రమం గర్వంగా నిర్వహించబడునుంది ఈనెల 26వ తేదీ సాయంత్రం నాలుగు గంటల నుండి మరుసటి రోజు తెల్లవారుజామున 6 గంటల వరకు కైతలాపూర్ గ్రౌండ్స్ కూకట్పల్లి నందు ఈ కార్యక్రమము నిర్వహిస్తున్నామని నిర్వాహకులు శ్రీశ్రీ కృష్ణ చాముండేశ్వరి మహర్షి చెప్పారు బుధవారం నాడు సోమాజిగూడ ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జాగరణ మహెూత్సవ కార్యక్రమాన్ని మహాదేవ శివరాత్రి సందర్భంగా 26వ తేదీన కైతులాపూర్ గ్రౌండ్స్ లో కూకట్పల్లి నందు నిర్వహిస్తున్నామని ఆయన తెలిపారు మహాశివరాత్రి సందర్భంగా ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని తెలిపారు ప్రోగ్రాం కన్వీనర్ డాక్టర్ జి వెంకటేశ్వర్ రాజు మాట్లాడుతూ విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర విశేష సంపదయ విభాగం ప్రముఖ డాక్టర్ తాడివాక రమేష్ నాయుడు..

# మానసిక వేదనతో యువకుని ఆత్మహత్య



**జూలూరుపాడు, ఫిబ్రవరి 19 (నవ భూమి ప్రతినిధి)** మానసిక వేదనతో యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన బుధవారం జరిగింది. స్థానిక పోలీస్ స్టేషన్ ఏ యస్ ఐ కోటేశ్వరావు కథనం ప్రకారం జడల చింత గ్రామానికి చెందిన దబ్బా నరసింహారావు కుమారుడు అరవింద్ కుమార్(20) అనే యువకుడు పాపకొల్లు గ్రామంలో గల పూసల శ్రీనివాస చారి అనే గ్రామీణ వైద్యుని వద్ద సహాయకునిగా ఉంటూ వైద్య చికిత్సా విధానం నేర్చుకుంటున్నాడు. గత కొంత కాలం గా ముభావంగా ఉంటున్నాడు. గమనించిన తల్లిదండ్రులు కారణం అడుగ గా దాట వేస్తున్నాడు. తొందరపడి ఎలాంటి చెడు నిర్ణయం తీసుకోవద్దని ధైర్యంగా ఉండమంటూ తల్లి దండ్రులు భరోసా ఇస్తున్నారు. ఈ క్రమంలోనే మంగళవారం మధ్యాహ్నం మూడున్నర గంటల సమయంలో ఏదో గుర్తు తెలియని పురుగుల మందు తాగి అరవింద్ కుమార్ ఇంట్లో అపస్మారక స్థితిలో పడి ఉండగా కుటుంబ సభ్యులు గమనించి ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స చేస్తుండగా బుధ వారం మృతి చెందినట్లు తెలిపారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనైనట్లు తెలిపారు.

# గుర్రాలపాడులో 'రైతు క్షేత్ర పాఠశాల'

## వరిలో సమగ్ర సస్య రక్షణపై రైతులకు శిక్షణ

**ఖమ్మం రూరల్, నవభూమి, ఫిబ్రవరి 19:** కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని సర్రాలపాడు గ్రామంలో 'రైతు క్షేత్ర పాఠశాల' కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు వరిలో సమగ్ర సస్య రక్షణపై శిక్షణ ఇచ్చారు. అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ ఉదయశంకర్ రైతులకు వ్యవసాయంలో మిత్ర పురుగులు, విత్తన శుద్ధి ఉపయోగాలగురించి చెప్పారు. కేవీకె, వైరా నుండి వచ్చిన శాస్త్రవేత్త డాక్టర్ రవి కుమార్ మాట్లాడుతూ వెదజల్లే పద్ధతి ఆవశ్యకత, సమగ్ర సస్య రక్షణ పద్దతుల గురించి విపులంగా చెప్పారు. అసిస్టెంట్ ప్లాంట్ ప్రొటెక్షన్ ఆఫీసర్ బసవన్నప్ప పురుగుమందుల వాడకం, వాడిన తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయ అధికారి ఉమా నగేష్, ఎఇవో ఆదర్శ్ పాల్గొని రైతులకు మార్గదర్శకం చేసారు. ఈ కార్యక్రమం రైతులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.







# సేవాలాల్ మహారాజ్ బోధనలు ముందుకు తీసుకువెళ్లాలి

## సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా



**కొత్తగూడెం ఫిబ్రవరి 19 నవభూమి ప్రతినిధి:** దేశమంతా తిరిగి తన యావత్ జీవితాన్ని బంజారా చైతన్య పరచడానికి సంత్ శ్రీ శ్రీ శ్రీ సేవాలాల్ కృషి చేశారని, ఆయన ఆచరణ ను, బోధించిన మంచిని ముందుకు తీసుకెళ్ళాలాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా కోరారు. బుధవారం హరిత కన్వెన్షన్ లో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సేవాలాల్ జయంతి కార్యక్రమం లో ఆయన మాట్లాడారు. 1950 తెలంగాణ లో నాటి నైజామ్ సైన్యం, భూస్వాములతో సాగిన పోరాటం లో నాను నాయక్ అగ్ర బాగానా నిలబడి పోరాడారన్నారు. బంజారా సమాజం నైజామ్ విలీనం లో ముందు భాగనా నిలబడిందన్నారు. గిరిజన జిల్లా అయిన ఈ ఏజెన్సీ జిల్లా లో గిరిజనులకు ఏ మాత్రం నష్టం రాకుండా చూసుకుంటామన్నారు. సేవాలాల్ మహారాజ్ పేరుతో మంచిభవనం నిర్మించుకుందామన్నారు. కమ్యూనిస్టు పోరాట యోధుడు నాను నాయక్ విగ్రహన్ని కూడా ఏర్పాటు చేసుకుందామన్నారు. చదువు చాలా ముఖ్యం అన్నారు. ఇబ్బందులున్నా పిల్లల చదువులు ముందుకు తీసుకెళ్ళాలన్నారు. జిల్లా పోడు భూములు పట్టాలు సాధించుకోగలిగామన్నారు. ఇంకా జిల్లాలో లక్షా 8 వేల ఎకరాలకు పట్టాలు రావలసి ఉందన్నారు. తాము అండగా ఉంటామన్నారు. నాయకత్వం ఆధునీకరణకు చేయూతనివ్వాలని, ఎమ్మెల్యే కూనంనేని నాయకత్వంలో మరిన్ని హక్కులు సాధించుకుందామన్నారు.

# కొత్తగూడెంలో ఘనంగా ఎంపీ ఆర్ఆర్ఆర్ జన్మదిన వేడుకలు

## పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో కేక్ కటింగ్

## ప్రభుత్వ ఆసుపత్రిలో పాలు పండ్ల పంపిణీ



**కొత్తగూడెం ఫిబ్రవరి 19 నవభూమి ప్రతినిధి :** ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామ సహాయం రఘురాంరెడ్డి జన్మదిన వేడుకలు భద్రాద్రి జిల్లా కేంద్రం కొత్తగూడెంలో ఘనంగా జరిగాయి. ముందుగా కొత్తగూడెం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యలయంలో కేక్ కటింగ్ చేసి ఎంపీ ఆర్ఆర్ఆర్ కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ జన్మదిన వేడుకల్లో మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, పెద్దబాబు, రైల్వే బోర్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, ఐఎన్టీయూసి వైస్ ప్రెసిడెంట్స్ రజాక్, పితాంబరం, నాయకులు విప్లవ రెడ్డి, సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, మాజీ కౌన్సిలర్స్ మాసూద్, సుందర్ రాజ్, దిశ కమిటీ సభ్యులు ఆనంద్, కాంగ్రెస్ నాయకులు పూనెం శ్రీనివాస్, బాల పాసి, చింతా నాగరాజు, మాజీ సర్పంచ్ బండ వెంకటేశ్వర్లు, మాలోత్ బలరాం, ఓబీసీ నాయకులు బొబ్బల వెంకట్ యాదవ్, మహిళా నాయకురాళ్లు వాణిరెడ్డి, హైమావతి, తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి మరో ఛత్రపతి ప్రధాని మోదీ

## కల్లూరులో దద్దరిల్లిన శివాజీ నినాదం

## భారతదేశం హిందూ దేశంగా మారబోతుంది

## ఖమ్మం బిజెపి పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి







**కల్లూరు, నవభూమి, ఫిబ్రవరి 19:** భారతదేశం హిందూ దేశంగా మారబోతుందని, భారత దేశానికి మరో ఛత్రపతిగా ప్రధాని మోదీ ఉన్నారని, బుధవారం కల్లూరులో జరిగిన ఛత్రపతి శివాజీ మహారాజ్ జన్మదిన వేడుకలలో, ఖమ్మం బిజెపి పార్లమెంటరీ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు పేర్కొన్నారు. కల్లూరులో చత్రపతి శివాజీ జన్మదిన వేడుకలలో భాగంగా స్థానిక శ్రీ సంతాన వేణుగోపాల స్వామి ఆలయం నుండి, విశ్వహిందూ పరిషత్, శివాజీ యువ సైన్యం, బజరంగదళ్ ఆధ్వర్యంలో మోటార్ సైకిల్ ర్యాలీని ఘనంగా నిర్వహించారు. కల్లూరు లోని అన్ని పురవీధుల్లో మోటార్ సైకిల్ లకు జెండాలు కట్టుకొని, జై శివాజీ మహారాజ్ కి జై, జైశ్రీరామ్, జై భవాని అంటూ నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించి శివాజీ గొప్పతనాన్ని చాటారు. అనంతరం కల్లూరు మెయిన్ సెంటర్ లో టపాసులు కాలుస్తూ, నినాదాలు చేస్తూ మరింత ఉత్సాహంగా జన్మదిన వేడుకల సంబరాలు నిర్వహించారు. అనంతరం నంబూరి ఆధ్వర్యంలో శివాజీ నినాదంతో ప్రతిజ్ఞ చేశారు. ర్యాలీని అదే ఆలయానికి చేరుకొని ముగించి, శివాజీ జన్మదినం సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న వారికి అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ నాయకులు, శివాజీ యువ సైన్యం నాయకులు, బజరంగదళ్ నాయకులు, చత్రపతి శివాజీ అభిమానులు, పార్టీలకు అతీతంగా హిందూ ప్రజలు అధికంగా పాల్గొన్నారు

# కుక్కల దాడిలో నెమలికి గాయాలు

## రక్షించి అటవీశాఖ అధికారులకు అప్పగింత

**ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 19 (నవభూమి ప్రతినిధి):** నెమలిని కుక్కలు వెంబడించి గాయపరుస్తుండగా అటుగా వెళ్తున్న యువకులు రక్షించి అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇచ్చారు. ఈ సంఘటన ఇబ్రహీంపట్నంలో బుధవారం చోటు చేసుకుంది. ఇబ్రహీంపట్నం చెరువు కట్టపై నెమలిని నాలుగైదు వీధి కుక్కలు వెంబడించి గాయపరుస్తుంటే అక్కడే వాకింగ్ చేస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు శ్రీనివాస్ గౌడ్ మరో ఇద్దరు యువకులు దానిని రక్షించి అటవీశాఖ అధికాలు ఫోన్ ద్వారా సమాచారం ఇచ్చారు. సమాచారం అందుకున్న వెంటనే అటవీశాఖ టెక్నికల్ అసిస్టెంట్ బానూరి శ్రీనివాస్ రెడ్డి అక్కడికి వెళ్లి నెమలికి సురక్షితంగా పశు వైద్యశాలకు తీసుకెళ్లి చికిత్స చేయించాడు.